# 11. p-బ్లాకు మూలకాలు

## (IVA-14 వ గ్రూపు మూలకాలు)

### స్టడీ నోట్స్

**1.** కార్బన్(C), సిలికాన్(Si), జెర్మేనియం(Ge), టిన్(Sn) మరియు లెడ్(Pb) లు 14 వ గ్రూపు మూలకాలు.

**2.1** IV A గ్రూపు మూలకాల సాధారణ ఎలక్ట్రాన్ విన్యాసం $ns^2np^2$

**2.2** C నుండి Pb కు పరమాణు వ్యాసార్ధం పెరుగుతుంది.

**2.3** పరమాణు వ్యాసార్ధం పెరగడం వల్ల (కార్బన్ తప్ప) సాంద్రత కూడా పెరుగుతుంది.

**2.4** కార్బన్ మరియు సిలికాన్‌లు అలోహాలు. జెర్మేనియం అర్థలోహం. టిన్ మరియు లెడ్‌లు లోహాలు.

**2.5** IV A గ్రూపు మూలకాల సాధారణ ఆక్సీకరణ స్థితులు –4, +2 మరియు +4.

**2.6** మూలకాల ఆక్సీకరణ స్థితులను 'జడజంట ప్రభావం' ఆధారంగా కనుగొంటారు.

| 14 |
|---|
| C |
| Si |
| Ge |
| Sn |
| Pb |
| Uuq |

**3.1** **కాటనేషన్ :** ఒక మూలక పరమాణువులు ఒకదానితో ఒకటి కలిసి శృంఖలాలను ఏర్పరుచుకునే ప్రక్రియను కాటనేషన్ అంటారు. **ఉదా:** కార్బన్

**3.2** కాటనేషన్ చూపించే మూలకాలలో కార్బన్‌ది అగ్రస్థానం. ఎందుకనగా C-C బంధశక్తి అధికంగా వుంటుంది.

**3.3** **రూపాంతరత :** ఒకే మూలకం వివిధ రూపాల్లో వేరు వేరు భౌతిక ధర్మాలతో ఒకే రసాయన ధర్మాలను కలిగి వుండటాన్ని రూపాంతరత అంటారు.

**3.4** కార్బన్‌కు రెండు రూపాంతరాలు కలవు. అవి స్ఫటిక మరియు అస్ఫటిక రూపాంతరాలు.

**3.5** **కార్బన్ స్ఫటిక రూపాంతరాలు:** డైమండ్, గ్రాఫైట్

**3.6** **అస్ఫటిక రూపాంతరాలు:** కోల్,కోక్, జాంతవాంగం, కట్టె బొగ్గు, దీపపు మసి, గాస్ కార్బన్, పెట్రోలియంకోక్ మొ॥

**4.1** భూతలంపై విస్తృతంగా లభించే మూలకాల్లో సిలికాన్ రెండోది.

**4.2** సిలికాన్ డై ఆక్సైడ్, త్రిమితీయ నిర్మాణం కలిగి ఉంటుంది.

**4.3** సిలికాన్ డై ఆక్సైడ్ ను 'సిలికా' $[SiO_2]$ అని అంటారు.

**4.4** సిలికా, స్ఫటిక మరియు అస్ఫటిక రూపాలను కలిగి వుంటుంది.

**4.5** సిలికా యొక్క శుద్ధమైన రూపము క్వార్ట్జ్ (రాక్ స్ఫటికం).

**4.6** బిల్డింగ్ నిర్మాణాలలో సిలికేట్‌లను ఉపయోగిస్తారు.
**ఉదా:** గ్రానైట్‌లు, పలక ఇటుకలు మరియు సిమెంట్.

**4.7** **జియొలైట్‌లు :** $[Si_2O_8]^{-2n}$ లో ఒకటి లేదా రెండు పరమాణువులు స్థానభ్రంశం చెందితే జియొలైట్‌లు వస్తాయి.

**4.8** జియొలైట్‌లు అయాన్ వినిమయ కారులుగాను, అణుజల్లెడలగాను పనిచేస్తాయి.

**5.1** **ఇంధనం :** ఆక్సిజన్‌తో మండించినప్పుడు ఎక్కువ ఉష్ణశక్తిని ఇచ్చే ఏ పదార్థాన్నైనా ఇంధనం అంటారు.

**5.2** CO మరియు $N_2$ ల మిశ్రమాన్ని ప్రొడ్యూసర్ గాస్ అంటారు.

**5.3** ప్రొడ్యూసర్ గాస్‌ని గ్యాస్ పరికరాలలో, $NH_3$ తయారీలో, స్టీల్, గ్లాస్‌ల తయారీలో ఉపయోగిస్తారు.

**5.4** CO మరియు $H_2$ ల మిశ్రమాన్ని వాటర్ గాస్ లేదా నీలి వాయువు అని అంటారు.

**5.5** వాటర్ గ్యాస్‌ను పరిశ్రమలలో ఇంధనంగా ఉపయోగిస్తారు. మరియు హేబర్ పద్ధతిలో అమ్మోనియా తయారీలో ఉపయోగిస్తారు.

**5.6** CO, $N_2$ మరియు $H_2$ ల మిశ్రమాన్ని సెమీ వాటర్ గాస్ అంటారు.

**5.7** ప్రొడ్యూసర్ గ్యాస్, వాటర్ గ్యాస్ మరియు సెమీ వాటర్ గ్యాస్‌లు, వాయు ఇంధనాలు.

BABY BULLET-Q